


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 25-04-2026

## ప్రభుత్వ ఆదేశాల
# అయితే నాకేంటి

గ్రామసభ సమాచారం గ్రామస్తులకు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం

వివరణ కోరితే నేను వచ్చాక ఉన్నవారితో చేస్తానంటూ సమాధానం.

గ్రామాభివృద్ధికి తోడ్పడే గ్రామసభ సమాచారం ఇవ్వకపోవడంపై కార్యదర్శి పై పాలకవర్గం గ్రామస్తుల ఆగ్రహం.

కార్యదర్శి తీరు పై అధికారులు చర్యలు తీసుకుంటారా..? చేసింది మాధికారి అంటూ వత్తాసు పలుకుతారా..?

05






# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు

### పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :**

పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల పాపిరెడ్డి నగర్ బస్తి లోని రోడ్ నెం.01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్ .భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు, మహేష్ గౌడ్, ప్రభాకర్, ఆర్. తిరుపతిరెడ్డి, జిబి కన్నారావు, తాటికిరణ్, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు, కే.యాదగిరి, ఎం కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, సి.హెచ్ సత్యనారాయణ రెడ్డి, హెచ్. రాజు రెడ్డి, గోపాల్, శరత్ రెడ్డి, అరుణ, లక్ష్మి, సులోచన, పద్మ ,శోభ, జాలి తదితరులు పాల్గొన్నారు.



06

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

### కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి

### బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల ఉపాధి అవసరాలకు మరింత సమర్థవంతంగా స్పందించాలి

### నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్)**

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వివిధ శాఖల అధికారులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ(దిశా) కమిటీ ఛైర్మన్ డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రదాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ సమావేశానికి దిశా చైర్మన్, ఎంపీ మల్లురవి తో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ మృతి.. 'ప్రభుత్వ హత్యే'



**చెన్నూరు,ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్):** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో నర్సంపేటకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని,ఇది ప్రభుత్వ హత్యేనని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బాపు నాయక్ ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్లే కార్మికులు మనస్తాపానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల్ని పరిష్కరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేత
- సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్



**చౌటుప్పల్, ఏప్రిల్ 24, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావనికి శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... సిపిఎం పార్టీ పోరు బాట కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఉన్నటువంటి సమస్యల్ని అధ్యయనం చేయడం జరిగింద అన్నారు. హైవే విస్తరణలో భాగంగా బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ప్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిచేసి ప్రారంభించాలని, నాగులకుంటను పూర్తిచేసి మంచినీటితో నింపి సుందరీ కరణ చేయాలని, మున్సిపాలిటీలోని చౌటుప్పల పట్టణ పరిధిలోని లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం, తంగడిపల్లిలోని స్మశాన వాటికలను నిర్మాణం చేయాలని, మున్సిపాలిటీలోని దివిస్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించాలని, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, భావనలపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి మల్లేశం, కందగట్ల ఆనంద్, గుణముని ఐలయ్య, కృష్ణ పాల్గొన్నారు.ద

## సీసీ రోడ్డును ప్రారంభించిన

- మోగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 24, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు రజక సంఘం ముత్యాలమ్మ గుడి వద్ద శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినం వైశాఖ శుద్ధ దశమిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేసిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో పట్టణ, మండల, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అవోప అనుబంధ సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవి మాత జన్మదిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఆర్యవైశ్యులు అందరికీ ఇది ఎంతో గర్వకారణమని ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యుల తరఫున కృతజ్ఞతలు చెబుతున్నట్లు జూలూరు రమేష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి అప్పయిపల్లి శ్రీనివాస్, ఆ వోప అధ్యక్షుడు కల్మిచర్ల రాఘవేందర్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ చిగుల్లపల్లి శ్రీధర్, గుగ్గిల శంకర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, జోన్ చైర్మన్ బాదం రఘు,కల్వ ఆంజనేయులు, కల్వ రమేష్, గంప వెంకటేష్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, గుబ్బ కిషన్, గందే రవి, శివ రాఘవేందర్, కల్వ కిషోర్, పాపిశెట్టి ప్రసాద్, చెరుకు మనోహర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్
- మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్



**చౌటుప్పల్, ఏప్రిల్ 24, క్రైమ్ మిర్రర్ :** శ్రీశ్రీశ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీ పెరుమళ్ళ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ప్రమాణస్వీకారోత్సవ కరపత్ర ఆవిష్కరణకు చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని వారి చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈనెల 27న నిర్వహించే దేవాలయ అధ్యక్షులు, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి భక్తులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ నూతన అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డికి , కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు దేప రమ్యరాజు, బుడ్డా సురేష్, గ్రంధాలయ మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, నూతనంగా ఎన్నికైన దేవాలయ నూతన అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ చంద్రయ్య, కే.శవ కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం బాలరాజు, కోశాధికారి సామిడి రాఘవరెడ్డి, కమిటీ ప్రతినిధులు చింతల పరమేష్, గజ్జల రాజు, నల్ల జంగయ్య, మెండే మల్లేష్, గుర్రం బాలరాజు, బాగా వెంకటేశం, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, మన్యం రమేష్, పోలోజు రామాచారి పాల్గొన్నారు.

## మృతి చెందిన ఆర్టీసీ కార్మికుడికి ఘనంగా నివాళులు




**చౌటుప్పల్,ఏప్రిల్ 24,క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల జరుపుతున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది.నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ గురువారం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా చౌటుప్పల్ ఏరియా ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి,పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, బుడ్డా సురేష్, మునుగోడు సమాఖ్య కన్వీనర్ ఎంపీ చారి, వెంకటేష్, రామదాసు, సిడి రెడ్డి,సుధాకర్,చెన్న కృష్ణయ్య, ఎస్వీ రెడ్డి,గణేష్, బాలరాజు,శ్రీను, రామకృష్ణ, అంజయ్య, కృష్ణ, హరికృష్ణ, లింగస్వామి, జంగయ్య కార్మికులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

- 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమా మహేశ్వరి సాయిలు



**చౌటుపల్ ఏప్రిల్ 24, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 17 వార్డులో బొబ్బిళ్ల కాళేశ్ ఇంటీ దగ్గర గత కొన్ని నెలల నుండి మున్సిపల్ పైపు లైన్ ఉండి కూడా నీళ్లు రావడం లేదు.ఈ విషయాన్ని కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన కౌన్సిలర్ సమస్యను గుర్తించి సమస్య పరిస్కారం కోసం పైపు లైన్ ను నీరు వచ్చే విధంగా సరి చేయించారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వార్డులో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, మునిసిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షలు మధాని గోపాల్, 17 వార్డు అధ్యక్షులు ఎస్.కె యూసఫ్,బొబ్బిళ్ల కాళేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్
- మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్

**చౌటుప్పల్,ఏప్రిల్ 24, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ లు పాల్గొని చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు ఆటపాటలతో మానసిక వికాసం, సృజనాత్మకత పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతలో ఉపాధి హామీ కూలీల ఆరోగ్యమే మా ప్రాధాన్యం

- సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తచెరువులో ఉపాధి హామీ పథకంలో భాగంగా పూడికతీత కార్యక్రమం చేస్తున్న ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, శుక్రవారం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్,ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ...పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల కూలీలు డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైనప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు కూడా కూలీలకు ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగినంత నీరు త్రాగడం, విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి మాత్రమే కాకుండా,ప్రజల ఆరోగ్యం కూడా తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవిత స్వామి యాదవ్,ఆరోగ్యశాఖ అధికారి ముత్యాలు,ఆశా వర్కర్ సుర్వి లావణ్య,ఫీల్డ్ అసిస్టెంట్ ఊడుగు వెంకటేష్ గౌడ్, కారోబార్ అంతటి నాగరాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల హక్కులను కాలరాయడం సరికాదు

- వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి గారితో కలిసి సమ్మెలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని బస్సు కండక్టర్లకు డ్రైవర్లకు ఇతర సిబ్బందికి వేతన సవరణ చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రథచక్రాలను అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. డ్రైవర్లు కండక్టర్లతో వ్యక్తి చాకిరీ చేయించుకుంటూ వారికి సరైన విధంగా జీతాలు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా తమ హక్కులు వినియోగించుకొని సమ్మె చేస్తున్న కార్మికులపై నిర్బంధం విధించడం ప్రభుత్వం నిరంకుశ విధానానికి నిదర్శనమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ హక్కులను రక్షించుకునేందుకు ఉద్యమం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఏర్పాటు చేసుకున్న టెంట్లను పోలీసుల చేత తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. అంతేకాకుండా కనీసం కండక్టర్లు ఆర్టీసీ ఉద్యోగులు వండుకున్న అన్నాన్ని కూడా తిన నీవ్వకపోవడం బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భావనల మధు, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీలు నిరంజన్, లింగం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగయ్య, రాజు అశోక్ అంజి మాస్టర్, రాజు, అశోక్,జిల్లా జేఏసీ నేత దార సుందర్, రవీందర్, జగదీశ్వర్, ప్రకాష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీలో చెరువులను తలపిస్తున్న డ్రైనేజీలు


- సమస్యను వెంటనే పరిష్కరించాలి
- మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.



**ఎల్బీనగర్ ఏప్రిల్ 24 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ ప్రాంతంలోని వివిధ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సమస్యలపై మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీలోని సాయిబాబా గుడి పక్కనున్న వీధులను పరిశీలించారు. అదేవిధంగా అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, పవనగిరి కాలనీ (ఫేజ్1), లక్ష్మీ భవాని కాలనీ మరియు ఇతర పరిసర సమస్యలు ఉన్న కాలనీలలో స్వయంగా పరిశీలిస్తూ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి పరిస్థితిని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ..ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీలో దాదాపు 20 సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు పూర్తిగా దెబ్బతిని, నిత్యం డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతోందని తెలిపారు. చిన్న వర్షం పడినా రోడ్లన్నీ డ్రైనేజీ నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయని, దీని వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జిహెచ్ఎంసి నుండి ఎం ఎం సి గా మారినప్పటి నుండి ఈ సమస్యలకు సంబంధించి జలమండలి అధికారులు ఎస్టిమేషన్లు సిద్ధంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు పనులకు అనుమతులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య చాలా తీవ్రమైనది. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అన్నారు. జలమండలి మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి ఆలస్యం చేయకుండా పైపులైన్ల మరమ్మత్తులు చేపట్టాలి అని అన్నారు. తక్షణమే ఎస్టిమేషన్ వేసిన పనులకు సాంక్షన్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అందరినీ అందరితో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, అంజలి రెసిడెన్సి అధ్యక్షులు రాజు గౌడ్, పవనగిరి కాలనీ (ఫేజ్1) అధ్యక్షులు సాయిలు గౌడ్,ఎల్లారెడ్డి కాలనీ (ఫేజ్2) అధ్యక్షులు శ్రీనివాస్,పవనగిరి కాలనీ (ఫేజ్3) హరి ప్రసాద్,ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీ సభ్యులు రామారావు, విజయలక్ష్మి,నరేష్ శ్రీనివాస్,జనార్దన్ రెడ్డి,రామిరెడ్డి,నాగమ్మ, గణేష్ మరియు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దువ్వాసి యాదగిరి కూతురు వివాహ వేడుకల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ మాజీ వార్డు సభ్యులు తిరుపతి, వార్డు సభ్యులు కొప్పు భరత్, శ్రీను నాయక్, ఒగ్గు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుడి మృతి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

- మృతుడి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగాన్ని కల్పించాలి...
- మృతి చెందిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి భారీ నష్టపరిహారాన్ని అందించాలి...
- ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది....
- తెలంగాణ రాష్ట్ర పీఏసీ సభ్యుడు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 24,క్రైమ్ మిర్రర్:** నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మార్పణం అత్యంత హృదయ విదారకమైన సంఘటన అని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఎసి సభ్యుడు డా.చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు . శుక్రవారం చౌటుప్పల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఇలా ప్రాణత్యాగం చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సంఘటన కేవలం ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్యల తీవ్రతను బయటపెడుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం మంచిదికాదని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం, కార్మికుల ఆశలను దెబ్బతీయడం అనేది బాధాకరమని పేర్కొన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా అవుట్‌సోర్సింగ్ విధానాలను అమలు చేస్తూ, ఉన్న సిబ్బందిపై విపరీతమైన పని ఒత్తిడి పెంచడం వల్ల ఇలాంటి విషాద సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మార్గదర్శకత్వంలో ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన సమస్యలపై వారికి పూర్తి అండగా నిలుస్తామని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయబోమని ఆయన తెలిపారు. గురువారం మృతి చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి భారి నష్టపరిహారం మాత్రమే కాకుండా, వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బొమ్మల గుడి నుండి తట్టి అన్నారం వెళ్లే సి.సి రోడ్ నిర్మాణ పనుల పరిశీలన

- ఎం ఎం సి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధ్వజమెత్తిన -- మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



**ఎల్బీనగర్ ఏప్రిల్ 24 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నిర్మిస్తున్న బొమ్మల గుడి నుండి డబల్ బెడ్ రూమ్,తట్టి అన్నారం మరయు నాగోల్ కి వెళ్లే ప్రధాన దారి సీ.సీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సి.సి రోడ్డు నిర్మాణం పనులు ఎం ఎం సి అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన సుమారు 2 కోట్ల నిధులతో సాంక్షన్ అయిన పనులను దాదాపు రెండు నెలల నుండి కొనసాగుతున్న పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని దాదాపు 30 కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని,అధికారుల నిర్లక్ష్యం వహించకుండా తొందరగా పనులు పూర్తి చేసి, ప్రజలు పడుతున్న సమస్యను పరిష్కరించాలని రోడ్లను తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని, లేనియెడల దాదాపు 30 కాలనీలో సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రధాన కార్యాలయాన్ని, ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆదేశాల అయితే నాకేంటి

- గ్రామసభ సమాచారం గ్రామస్తులకు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం
- వివరణ కోరితే నేను వచ్చాక ఉన్నవారితో చేస్తానంటూ సమాధానం.
- గ్రామాభివృద్ధికి తోడ్పడే గ్రామసభ సమాచారం ఇవ్వకపోవడంపై కార్యదర్శి పై పాలకవర్గం గ్రామస్తుల ఆగ్రహం.
- కార్యదర్శి తీరు పై అధికారులు చర్యలు తీసుకుంటారా..? చేసింది మాధికారి అంటూ వత్తాసు పలుకుతారా..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం రోజే గ్రామ పంచాయతీలకు ఓ పంచాయతీ కార్యదర్శి వల్ల అవమానం జరిగింది.గ్రామస్థాయిలో ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో చర్చనీయాంశమైంది.శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసిన మాధారం,మీనేపల్లి కలాన్ రెండు గ్రామపంచాయతీలకు సెక్రటరీగా ఉన్న విశ్వనాథం మాత్రం గ్రామసభ ఉందని గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా అధికారుల ఆదేశాలను బేఖాదర్ చేశారు.మాధారం,మీనేపల్లి కలాన్ గ్రామపంచాయతీల్లో పంచాయతీ పాలకవర్గానికి, గ్రామస్థులకు గ్రామసభ ఉందని ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించారు.శుక్రవారం ఇదే విషయం పై క్రైమ్ మిర్రర్ విలేకరి పంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా వివరణ కోరగా సమాచారం ఇవ్వనిది నిజమే గ్రామానికి వచ్చాక ఉన్నవారితో గ్రామసభ పెడుతామాని చెప్పుకొచ్చారు.గ్రామపంచాయతీ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు ఇలా చెప్పడం చూసి షాక్ తిన్నారు.అనంతరం గ్రామానికి చేరుకొన్న పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్ మాధారంలో,మీనేపల్లికలాన్ గ్రామాలల్లో 15,12 మందితో తూతూ మంత్రంగా గ్రామ సభలను ఏర్పాటు చేశారు.ఈ ఘటనపై గ్రామస్తులు ఎందుకు మాకు సమాచారం ఇవ్వలేదని పాలకవర్గం,గ్రామస్తులు అడిగితే పంచాయతీ కార్యదర్శి పొంతన లేని సమాధానాలు చెప్పడం విమర్శలకు తావిస్తోంది.ఇక ఇదే విషయాన్ని ఎంపీవో విజయ్ కుమార్ ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి గ్రామసభ ఉందని సమాచారం ఇవ్వకపోవడం తప్పేనని,పూర్తి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకొంటామని చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా గ్రామసభ ఉందని సమాచారం ఇవ్వకపోవడం పంచాయతీ కార్యదర్శి చేసిన తప్పు మరి దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా చేసింది మా అధికారే అని ఆయనకే వత్తాసు పలుకుతారా అనేది వేచి చూడాలి.

# సేర్టిలైజేషన్ కేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ పరిశీలన



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడులో కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రం గుర్తించడానికి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు.కుక్క కాటు ఘటనలు జరుగుతుండటంతో వీధి కుక్కల జనాభాను తగ్గించే ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని,కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మండల కేంద్రంలో త్వరితగతిన కేంద్రం ఏర్పాటుకు చూడాలని తహశీల్దార్ నరేష్ ,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లకు కలెక్టర్ సూచించారు..ఆర్డీఓ శ్రీదేవి, ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోవద్దని తెలంగాణ ఉద్యమకారుడు కళ్ళెం సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చండూరులో ఆయన మాట్లాడుతూ.. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, కుటుంబాలను అనాదాలను చేయొద్దని, కార్మికులు శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు చేసి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని వారు కార్మికులను కోరారు. ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగ కార్మికులను పిలిచి చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎర్రజల్ల లింగయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు ఆవుల వెంకన్న, చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేటలో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించిన విద్యుత్తు అధికారులు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో నెలకొన్న లోవోల్టేజీ సమస్యకు విద్యుత్తు అధికారులు శుక్రవారం చెక్‌పెట్టారు. 15కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి 25కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. లోవోల్టేజీ సమస్య పరిష్కారం అవటం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు ఏఈ సాయిగణేష్, జేఎల్ఎమ్ వర్కాల నవీన్‌కుమార్, బోమపల్లి గణేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మధుసూదన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ మధుసూదన్ రెడ్డి ని నాగర్కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండవ శనివారం ఆదివారం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెండు జజూ ం మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, పూర్వాధ్యక్షులు ఎస్ మురళి, జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, మండల బాధ్యులు బాలస్వామి, సురేష్ బాబు, శేఖర్ నరసింహ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27 న జరుగు తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

- సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఏప్రిల్ 27న నూతన పెన్షన్ల మంజూరు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకతీతంగా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ,నిర్వహించనున్న తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను సిపిఎం నాయకులు ఆవిష్కరించడం జరిగింది. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 29 నెలలు గడుస్తున్న నేటికీ అనేకమంది వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు, వివిధ వృత్తిదారులకు నూతన పెన్షన్లను మంజూరు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 57 సంవత్సరాల నుండి వృద్ధులందరికీ, వితంతువులకు 4000 రూపాయలు మరియు వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి అధికారం చేపట్టి 29 నెలలు గడుస్తున్న నేటికీ హామీలను అమలు చేయలేక పోయిందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేస్తూ వెంటనే పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టామని చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించకుండా తమ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఈ పద్ధతిని వెంటనే మానుకొని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం,పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు శీలం ఇందిర, కొండూరు సత్తయ్య, ద్నబోయిన యాదగిరి,దేశపాక రవి,కొమ్ము స్వామి, వనం మురళి, మారబోయిన ముత్యాలు,సలిగంజి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

- కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి
- బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల ఉపాధి అవసరాలకు మరింత సమర్థవంతంగా స్పందించాలి
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వివిధ శాఖల అధికారులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ(దిశా) కమిటీ ఛైర్మన్ డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రదాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ సమావేశానికి దిశా ఛైర్మన్, ఎంపీ మల్లురవి తో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, పాల్గొన్నారు. ఉపాధి సృష్టి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని మల్లు రవి పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పీఎంఈజీపీ) వంటి పథకాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి బ్యాంకు తమ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్ఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరులో వేగం పెంచాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రధానమంత్రి ముద్ర యోజన (ముద్ర యోజన), ప్రధానమంత్రి విశ్వకర్మ (పీఎం విశ్వకర్మ) వంటి పథకాల కింద అర్హులైన వారికి తక్షణమే రుణాలు అందించాలన్నారు. అదేవిధంగా, ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఆమోదం పొందిన రుణ దరఖాస్తులకు ఆశించిన స్థాయిలో రుణాలు అందించకపోవడం పట్ల ఎంపీ మల్లు రవి అసంతృప్తి వ్యక్తం చేశారు. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులు తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకర్లు కేవలం రుణాల మంజూరుకు మాత్రమే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు మార్గదర్శకత్వం కూడా అందించాలని ఎంపీ మల్లు రవి సూచించారు. వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, రుణ వినియోగం, తిరిగి చెల్లింపు విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ,సమగ్రంగా చూస్తే, ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకింగ్ రంగం చురుకుదనం ప్రదర్శించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పలు కీలక శాఖల అధికారులతో విస్తృత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జరిగిన దిశ ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగం నుండి జాతీయ రహదారులు, రోడ్లు & భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, నీటిపారుదల శాఖ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ శాఖ పనితీరుపై అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు. మిషన్ భగీరథ అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఫలితాలు, మౌలిక సదుపాయాలపై ఎంపీ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, వసతి, ఆహారం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన వసతి గృహాల పరిస్థితిపై కూడా ప్రత్యేకంగా చర్చిస్తూ, అక్కడి పరిస్థితులను తరచుగా పర్యవేక్షించాలని సూచించారు.

సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖల పనితీరును పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకింగ్ రంగం ద్వారా రుణాల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, మెడికల్ కళాశాల, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై కూడా ఎంపీ గారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లభ్యత, ఔషధాల సరఫరా, పరికరాల వినియోగం, అత్యవసర సేవల సామర్థ్యంపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పనులపై సమీక్ష నిర్వహిస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పల్లె ప్రగతి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువుల్లో పూర్తి కావాలని, పనుల నాణ్యతపై రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు. ప్రజల సంక్షేమం మరియు జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు స్పందనాత్మకంగా వ్యవహరించాలని ఎంపీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి లు తమతమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సౌకర్యాలను కల్పించేలా బాధ్యత యుతంగా అధికారులు పనిచేయాలని, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని కోరారు నాగర్ కర్నూల్ మున్సిపల్ ఛైర్మన్ తీగల సునేంద్ర, అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసులు, దిశా కమిటీ సభ్యులు ఏం భగవంతు రెడ్డి, చెన్నయ్య, మణెమ్మ , డాక్టర్ వెంకట్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణారావు పాల్గొన్నారు.





# అమరజీవి పైళ్ల మల్లారెడ్డి

ఆశయ సాధనలో ముందుకు సాగుదాం

సిపిఎం

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల మాజీ సర్పంచ్ సిపిఎం మండల నాయకులు అమరజీవి పైళ్ల మల్లారెడ్డి ఆశయ సాధన కోసం ముందుకు సాగుదామని ఆయన చూపిన స్పూర్తితో ప్రజా సమస్యల పరిష్కారంపై కృషిచేద్దామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సుంకిశాల సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. శుక్రవారం సుంకిశాల గ్రామంలో పైళ్ల మల్లారెడ్డి 20 వ వర్ధంతి సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అమరజీవి పైళ్ల మల్లారెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ బడుగు బలహీన వర్గాలు పేదలు,దళితులు,రైతాంగ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశాడని అన్నారు. చిన్నతనంలోనే తన తండ్రి యొక్క వారసత్వంగా ఎర్ర జెండా పట్టుకొని తన చివరి శ్వాస వరకు ఎర్రజెండా కింద పనిచేశారని అన్నారు. సుంకిశాల గ్రామంలో గ్రామ సర్పంచ్ గా ప్రజల మద్దతుతో గెలిచి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పని చేశాడన్నారు. గ్రామంలో మంచినీరు, రోడ్లు,మురుగునీటి కాలువలు తదితర వసతులు కల్పించడంలో మల్లారెడ్డి కీలక స్థానమన్నారు.కేవలం సర్పంచ్ కి పరిమితం కాకుండా వలిగొండ మండల కేంద్రంలో దాతల సహకారంతో నిర్మించిన వెంకటేశ్వర ప్రభుత్వపాఠశాల,జూనియర్ కళాశాల ఏర్పాటుకు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం దాని నిర్మాణం కోసం నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఆయన సర్పంచ్ గా ఉన్న కాలంలో నీటి ఎద్దడి సమస్య వస్తే స్థానిక సర్పంచ్ అయినప్పటికీ ఎంపీడీవోకార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేసి అధికారులను నిలదీసిన ప్రజానాయకుడని అన్నారు ఆయన నిరంతరం పుస్తకాలు పేపర్లు అధ్యయనం చేసే వాడని అందరికీ ఆదర్శంగా నిలిచేవాడని



అన్నారు.రైతుల సమస్యలపైన నీతి నిజాయితీ నిస్వార్థంతో పెద్ద ఎత్తున గ్రామంతో పాటు మండలంలో పోరాటాలు చేసారని వారు అన్నారు. ఆయన ఆశయ మార్గంలో వారి కుమారుడు కోడలు నడుస్తూ గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ప్రజా మద్దతుతో పని గతంలో పని చేశారని తిరిగి మళ్ళీ సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని గతంలో వారు చేసిన అనేక అభివృద్ధి పనులను గుర్తు చేశారు.నేటికి గ్రామంలో ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ఆయన ఆశయ మార్గంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు మల్లారెడ్డి స్పూర్తితో ప్రజా సమస్యలపై పని చేయాలని కోరారు స్థానికంగా మార్కెట్లో పోసిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గూడూరు వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కమిటి సభ్యులు కొండే కిష్టయ్య,సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ,సహాయ కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం,పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల మోహన్ రెడ్డి,గుర్రం బాల్ రెడ్డి,మంగ బాలయ్య,గుర్రం సత్తిరెడ్డి,గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మంగ జగన్,వార్డు సభ్యులు దేశపాక నవనీత,పైళ్ల సరిత,పోలేపల్లి హమీద,కాటేపల్లి వనజ,పిఎన్ఎమ్ జిల్లా నాయకులు దేశపాక రవి,కొమ్ము స్వామి,నాయకులు కాటేపల్లి పాండు,మొగిలిపాక బొందయ్య, పోలేపల్లి స్వామి,మంగ నరసింహ,పోలేపల్లి రాములు,మంగ పాండు,పబ్బతి గాని సత్తయ్య, పోలేపల్లి ఉప్పలయ్య,గోపగాని కుమార్,బోదాసు సోములు,ఎడవల్లి రాములు,చెరుకు ఉపేందర్,మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వా'బడీ'..సేవలు మరింత స్మార్ట్

అంగన్వాడీ సిబ్బందికి స్మార్ట్ పోన్ల పంపిణీ

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత స్మార్ట్‌గా మారనుంది. క్షేత్ర స్థాయిలో మాతా శిశు సంరక్షణ కోసం శ్రమిస్తున్న టీచర్ల సేవలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. కొన్నేళ్లుగా పాత తరం ఫోన్లు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్న సిబ్బందికి స్మార్ట్ ఫోన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూపాలపల్లి డివిజన్‌లోని 418 మంది అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ మాసం నిర్వహించినట్లు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో గర్భిణీలు, చిన్నారులకు సేవలు అందించడంలో అంగన్వాడి సిబ్బంది ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ప్రతి చిన్నారి, గర్భిణి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, పథకాల సమర్థవంతమైన అమలుకు అది దోహదపడుతుందని సూచించారు. ప్రతి కేంద్రంలో పిల్లల ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మారుమూల ప్రాంతాల్లో కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం చిన్నారులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ రాజబాబు, మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమరయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, కౌన్సిలర్లు, ఆర్టీఐ సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అక్రమ అరెస్టు

క్రైమ్ మిర్రర్ వలిగొండ:శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుండగా ఆలేరు లో అరెస్టు చేసి వలిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి బి ఆర్ఎస్



పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్రోజు సర్పంచ్ లు పడమటి మమత నరేందర్ రెడ్డి మద్దెల మంజుల నాగరాజు మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాసు మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ కొమురెల్లి సంజీవరెడ్డి ఐటి పాముల ప్రభాకర్ పల్సం రాజు బల్లూరి నరేష్ రెడ్డి పబ్బు స్వామి కలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ నేత సిగారి రవి జన్మదిన వేడుకలు

అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్: పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ నాయకుడు సిగారి రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మండే మార్కెట్ ప్రాంతంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ శ్రేణులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. రక్తదాతలకు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డొనేషన్ సెంటర్ ప్రతినిధులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సిగారి రవి మాట్లాడుతూ... తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించిన అభిమానులకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం వంటి మహోన్నత కార్యక్రమాల్లో యువత ముందుండడం గర్వకారణమని పేర్కొన్నారు. సిగారి మంజుల చంద్రశేఖర్ మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా యువత ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఎక్సైజ్ దాడులు

1.944 కిలోల నల్లబెల్లం స్వాధీనం

దాడిలో పాల్గొన్న డిటిఎఫ్ సిఐ కరుణశ్రీ

క్రైమ్ మిర్రర్ పాలేరు: నేలకొండపల్లి కోనాయగూడెం సమీపంలోని తండా ప్రాంతంలో నల్లబెల్లం అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు నేలకొండపల్లి సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నెలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకరగిరి తండా, కోనాయగూడెం ప్రాంతాల్లో ఐడీ మరియు బెల్లం నిల్వలపై తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఒక నల్లబెల్లం కేసును గుర్తించి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కోనాయగూడెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాస్ తన ఇంట్లో అక్రమంగా నల్లబెల్లాన్ని తయారు చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి, 1.944 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి, డిటిఎఫ్ సీఐ కరుణశ్రీ, నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ సీఐ రమేష్, ఎస్సై లతతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ మద్యం తయారీకి సహకరించే వారిపై, నల్లబెల్లం నిల్వలు, రవాణా మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



## పని ప్రదేశంలో మౌలిక వసతుల కల్పన



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్ళ సింగారం లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని, కార్మికుల హాజరు నమోదు విధానాన్ని ఆమె సమీక్షించారు. పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కూలీలకు అందుతున్న వేతనాలు, సౌకర్యాలపై కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాల్సిందిగా తెలిపారు. అలాగే పనుల ప్రదేశాల్లో నీడ కోసం టెంట్,తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని కార్యదర్శి ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపివో మామిడి శ్రీరాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్,పీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం విషయంలో చిన్న చూపు

**పంపు హౌస్ కు పిండ ప్రధానం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నారని కాటారం పంపు హౌస్‌కు బిఆర్ఎస్ శ్రేణులు పిండ ప్రదానం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోవడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టులోని పంపుహౌస్‌లలో అక్రమాలు, పనులలో జాప్యం లేదా నిర్లక్ష్యం జరుగుతుందని నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా పిండ ప్రదానం చేసి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు చిన్న కాళేశ్వరం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనేది ప్రతిపక్షాల విమర్శ కావచ్చు, కానీ అధికారికంగా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై విచారణను వేగవంతం చేసింది. శ్రీధర్ బాబు ఇటీవల మండలిలో మాట్లాడుతూ, గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో పది సంవత్సరాలుగా చేసిన తప్పులను ఎత్తిచూపుతూ, ప్రతిపక్షం ఆరోపణలను తిప్పికొట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మహాదేవపూర్ బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, కాటారం మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్ కుమార్, కొండ గొర్ల వెంకటస్వామి, చిట్యాల సమ్మయ్య, ఇనుముల సతీష్, సంపత్ మహారాజ్, కామిడి ప్రమోద్, రామిళ్ల రాజబాపూ, జాగిరి మహేష్, బోడతిరుపతి, సకినాల ప్రశాంత్, తూటి మనోహర్, చంద శ్రీనివాస్, గాజుల విక్రమ్,రజాకర్, రమేష్, జిముడ వంశీ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొందుర్గులో ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**మోడీపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలి**

**ఖర్గే వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం,..**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆగ్రహం..**



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు :-** భారత ప్రధాని నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రధానిని అవమానించడమేనని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొనీ ప్రధాని మోడీకి క్షమాపణ చెప్పాలని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా, పరువు నష్టం కలిగించేలా ఉన్నాయని, కాంగ్రెస్, డీఎంకేలు దేశ ప్రజలను అవమానించాయని, ప్రధాని మీద దాడి ద్వారా ప్రజల తీర్పును అవమానిస్తున్నాయని విమర్శించారు. ఖర్గే వ్యాఖ్యలు "అనుచితమైనవి, అవమానకరమైనవి, ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైనవి" కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహించకుండా గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, చౌదరిగూడ మండల అధ్యక్షులు ఎదిరే రాజు, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, సీనియర్ నాయకులు సున్నాల అంజయ్య, ఎర్ర రవి, రామచంద్రయ్య, బోయ వీరన్న, రమేష్, నర్సింలు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**హైకోర్ట్ తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న, మల్లయ్య యాదవ్**



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక అంత తప్పుల తడక అని ఈ రిపోర్ట్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు పైన ఎలాంటి చర్యలు తీసుకోకూడదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుట్ర బయట పడిందని అన్నారు. కేసీఆర్,హరీష్ రావు లను బదనాం చేసేందుకే కమిషన్ వేసి ప్రజా ధనం లూటీ చేశారని. తాము అధికారంలోకి రావడానికి ఇచ్చిన తప్పుడు వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలను మభ్య పెట్టి కాలయాపన చేసేందుకే కమిషన్ వేశారని అన్నారు. ఇలాంటి తప్పుడు కమీషన్ లు కేసులు వేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని వేధిస్తూ రెండున్నర ఏండ్లు గడిపారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో అంతులేని వ్యతిరేకత పెరిగిందని. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పుడు కాంగ్రెస్ బీజేపీ పార్టీలను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, దేశపంగు మధు మాజీ సర్పంచ్ లు కొచ్చర్ల బాబు కప్పల రామ్మూర్తి రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్,కనకటి మహేష్ బత్తుల విజయ్ కుమార్. పాల్వాయి గణేష్ వీరమల్ల యాదగిరి బొడ్డుపల్లి. సతీష్ ఇమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి జటాంగ్ సతీష్ వార్డ్ మెంబర్ సురేందర్ మహేష్ నల్లగొండ మురళి పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తున్న కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం

**ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి కార్మికులను ఆదుకోవాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 24:** ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలగా వ్యవహరిస్తున్నారని అలాంటి సంపద సృష్టికర్తలను ఉపాధి నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఉపాధి హామీ ద్వారా చెరువుల్లో పూడికతీత, గట్ల నిర్మాణము, మట్టి పనులు, రహదారుల నిర్మాణము, కాలువల నిర్మాణము మరియు మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులను పెంచుతున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ కార్మికులను పనుల నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి - జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించి,పని ప్రదేశంలో కార్మికులు ఎర్రటి ఎండకు ఎండుతూ తాగడానికి నీళ్లు లేక, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడితే కోలుకునే వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. వీటి సాధన కోసం మే 4న కూరెళ్ళ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేముల భిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ నాయకులు మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సూదగాని యాదమ్మ, కార్మికులు నాగమణి, రమణ, నిర్మల, లక్ష్మీనరసమ్మ, మల్లమ్మ, ముత్తమ్మ, సోమమ్మ, సప్నా, బుచ్చమ్మ, పూలమ్మ, పద్మ, కవిత, మాధవి, మంగమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, సుజాత, సిద్ధమ, లచ్చమ్మ, నరసమ్మ, పూలమ్మ, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఎదగాలి... బాలానగర్ సీఐ నర్సింహా రాజు**



**బాలానగర్, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బాలానగర్ మండలంలోని బీసీ బాలుర వసతి గృహంలో వెల్ఫేర్ ఆఫీసర్ కమల్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక సీఐ నర్సింహా రాజు, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అధికారులు హాస్టల్ అంతటా పర్యటించి విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, భోజన నాణ్యతను పరిశీలించి, విద్యాబోధన జరుగుతున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. "నేటి తరం విద్యార్థులే రేపటి డ్రగ్స్ రహిత సమాజానికి నిర్మాతలు. యువత తమ కెరీర్‌పై దృష్టి సారించాలి తప్ప మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకూడదు," అని ఆయన హెచ్చరించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, కేవైసీ అప్‌డేట్ లేదా లక్కీ డ్రా పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బాధితులు ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా**

**పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** పాపిరెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నంబర్ 01, 02 బి బ్లాక్ లో రూ. 21 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డి, శ్రీ కాంత్ బాలక్ష్మి, ఎడ్ల సంపత్ రెడ్డి, మహేష్, శరత్ రెడ్డి, జీవన్, స్వామి, భిక్షు రామ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శోభా రెడ్డి, టి వి పద్మ, సులోచన, పద్మ, వెంకట లక్ష్మీ, మనోజ్, రమేశ్, మల్లికార్జున్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం.



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) :** కాళేశ్వరం ప్రాజెక్టు పై హైకోర్టు వారు (22 ఏప్రిల్ 2026 బుధవారం నాడు) ఇచ్చిన తీర్పు తెలంగాణ యావత్ ప్రజానీకానికి చాలా సంతోషకరమైనదని అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ జాతి పిత.తెలంగాణ రాష్ట్ర సాధకుడు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. కడిగిన ముత్యంలా ఈ తీర్పు వచ్చినందుకు యావత్ తెలంగాణ ధ్యానికానికి ఆనందదాయకమని బంగారు దీపక్ అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు అంటే (1) 3 బ్యారేజీలు (2) 15 రిజర్వాయర్లు (3) 19 సబ్ స్టేషన్లు (4) 21 పంపు హౌస్ పౌజులు (5) 203 కిలోమీటర్ల స్వరంగ మార్గం (6) 1531 కిలోమీటర్ల గ్రావిటీ (7) 98 కిలోమీటర్ల ప్రెషర్మెంట్స్ (8) 141 టిఎంసిల స్టోరేజ్ సామర్థ్యం (9) 530 మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోయడం (10) 240 టీఎంసీల నీళ్ల ఉపయోగం ఈ కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం 227 పిల్లర్లు ఉండడం ఇందులో కేవలం మేడిగడ్డ బ్యారేజ్ లోని ఏడవ బ్లాక్ లోని పిల్లర్ నంబర్ 19, పిల్లర్ నెంబర్ 20, పిల్లర్ నెంబర్ 21 మాత్రమే కొద్దిగా కుంగడం జరిగింది కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం ఖర్చు 93, 872 లక్షలు ఖర్చు బిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేయగా కాంగ్రెస్ పార్టీ పనికిమాలిన గుంపు మేస్త్రి లక్షల కోట్లు అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించడం తో తెలంగాణ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టడం కట్టారు ఇప్పుడ హైకోర్టు వారిచ్చిన తీర్పు పిసి గోష్ కమిషన్ తమయొక్క నివేదికలో నిబంధనలు పాటించలేదని ఆ నివేదిక ఒక తప్పులతడకగా ఉందని తద్వారా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎలాంటి మచ్చ లేదని హైకోర్టు వారు తీర్పు ఇవ్వడంతో ఈ కాంగ్రెస్ నాయకులు తమ యొక్క మొఖాలను మూసీ నదిలో దాచుకో వాల్సిన పరిస్థితి ఏర్పడింది రేపటి నుండి తెలంగాణ ప్రజానీకానికి వాళ్ల మొకాలు చూపిస్తే యావత్ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ నాయకుల ముఖాలపై ఉమ్మివేసే స్థితి దాపురించిందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల అవినీతి జరిగిందని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులకు హైకోర్టు వారు ఇచ్చిన తీర్పుతో అవమానం అయిందని బంగారు దీపక్ అభిప్రాయపడ్డారు గౌరవ కేసీఆర్ కడిగిన ముత్యములే తెలంగాణజ ప్రజల గుండెల్లో ఆరాధ్యదైవంగా వెలుగొందుతారని తన ఆనందం వ్యక్తం చేశారు



## నూతన మంజీరా పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలానగర్, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ రోడ్ నెంబర్ 5 లో పాత బీడు పైపుల స్థానే పొల్యూషన్ సమస్యలు వస్తున్నందున 10 లక్షల నిధులతో మంజీరా నీటి పైప్లైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శోభన కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు పటేల్ పటోళ్ల నాగిరెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి జన్మదిన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పార్టీ నియోజకవర్గ కార్యాలయం శ్రీ హేమ దుర్గ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి నాగిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని అంటిపెట్టుకొని ఉండి సుదీర్ఘకాలం సేవ చేస్తూ పార్టీలోని నాయకులకు, యువతకు నాగిరెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, తూము వేణు, ప్రకాష్ ముదిరాజ్, రాజేందర్, రాము, అస్లాం, కొండల్, కుమారస్వామి, వినోద్, అక్బర్, జగదీష్, సాయి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కీలక అడుగు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఇన్‌చార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, కోశాధికారి కంచ సత్యనారాయణ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారంగపాణి పటేల్, నాయకులు కడారు రమేష్ పటేల్ తదితరులు పాల్గొని సతీష్ కుమార్ పటేల్‌కు అభినందనలు తెలిపారు.